బీఆర్ఎస్‌తోనే అందరికీ సంక్షేమ ఫలాలు

● మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

ఆత్మకూరు (ఎస్) : బీఆర్ఎస్‌తోనే పార్టీలకు అతీతంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పాత సూర్యాపేట, నెమ్మికల్, కందగట్ల, గట్టికల్, బోరింగ్ తండా, పాతర్లపహాడ్, ఇస్తాళాపురం, ముక్కుడుదేవులపల్లితోపాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మన తలరాతను నిర్ణయించే ఓటు విషయంలో ప్రజలు జాగ్రత్త వహించాలని అన్నారు. 2014కు ముందు దామోదర్‌రెడ్డి పాలనలో కరెంట్ ఉంటే వార్త అయితే.. నేడు బీఆర్ఎస్ పాలనలో కరెంటు పోతేనే వార్త అన్నారు. 30 ఏళ్ల దామోదర్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని తెలిపారు. ఆనాడు కాంగ్రెస్‌కు వేసిన ఓట్లు కొట్లాటలను తీసుకొస్తే.. రెండుసార్లు కారు గుర్తుకు వేసిన ఓట్లు సూర్యాపేట జిల్లాకు మెడికల్ కాలేజీ, సాగు నీరు, మంచినీరు, సంక్షేమ పథకాలు తీసుకొచ్చాయన్నారు. మళ్లీ ఆశీర్వదించి గెలిపిస్తే సూర్యాపేటకు ఇండస్ట్రియల్ పార్కు తెచ్చి పదివేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. అనంతరం పలువురు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జెడ్పీ వైస్‌చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు నరసింహారావు పాల్గొన్నారు.

సూర్యాపేట : బీఆర్ఎస్‌తోనే మైనార్టీల సంక్షేమం సాధ్యమైందని మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జగదీష్ రెడ్డికి మద్దతుగా సూర్యాపేటలో ముస్లిం మైనార్టీలు చిన్నమసీదు వద్ద బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.


పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి


నెమ్మికల్‌లో మాట్లాడుతున్న జగదీష్ రెడ్డి


కౌన్సిలర్‌ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ కౌన్సిలర్

కాంగ్రెస్ పార్టీకి చెందిన 43వ వార్డు కౌన్సిలర్ నామా అరుణప్రవీణ్ కుమార్ ఆ పార్టీ నుంచి శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి జగదీష్‌రెడ్డి ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇటీవల మృతిచెందిన కౌన్సిలర్ అరుణ భర్త ప్రవీణ్ చిత్రపటానికి మంత్రి నివాళులర్పించారు.


మంత్రిని సన్మానిస్తున్న నాయీ బ్రాహ్మణులు

బీఆర్ఎస్‌తోనే కులవృత్తులకు పూర్వవైభవం

సూర్యాపేట : సమాజ ప్రగతిలో తొలి ఆయుర్వేద వైద్యులుగా, మంగళ వాయిద్య కళాకారులుగా, క్షురక వృత్తి దారులుగా సమున్నత సేవలు అందించిన నాయీ బ్రాహ్మణులకు ఈ సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేటలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మంత్రికి రాబోయే ఎన్నికల్లో నాయీ బ్రాహ్మణులు ఏకగ్రీవంగా తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. సెలూన్లకు ఉచితంగా 250 యూనిట్ల విద్యుత్, బీసీ బంధు పథకంలో రూ.లక్ష ఆర్థికసాయం అందించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు.

సభకు తరలిన నాయకులు

నాగారం: తిరుమలగిరిలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు శుక్రవారం నాగారం మండల పరిధిలోని గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. సభకు తరలివెళ్లిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు, ఎలమకంటి సోమన్న, నాతి వీరమల్లు, కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, పలువురు నాయకులు, తదితరులు ఉన్నారు.

సామేలును గెలిపించాలి

అర్వపల్లి : తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న మందుల సామేలుకు మాదిగలు ముందుండి ప్రచారం చేసి, ఓట్లేసి గెలిపించాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్నమాదిగ కోరారు. శుక్రవారం అర్వపల్లిలో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో మాట్లాడారు. సామేలు స్థానికుడు కావడంతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించాడని చెప్పారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి బాలయ్య, కందుకూరి శ్రీను, సీహెచ్. గంగరాజు, మండల అధ్యక్షుడు ఇటికాల చిరంజీవి, శ్రీను, నాగేశ్వరరావు, సాయి, వెంకన్న, ఆంజనేయులు, అల్లెయ్య, సత్తయ్య, సంజీవ, నర్సయ్య, మహేష్, జీవరత్నం, బన్ని, సైదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కాంగ్రెస్ పార్టీలో చేరిక


కౌన్సిలర్ ప్రియలతా రాముగౌడ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న చెవిటి వెంకన్నయాదవ్

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో వివిధ పార్టీల నాయకులు శుక్రవారం డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు మంచాల వెంకన్న, మండల్‌రెడ్డి రాంరెడ్డి, గెండెల వీరభద్రయ్య, పాడిశెట్టి లింగయ్య, మంచాల యాదగిరి, మంచాల నర్సయ్య, గంట నవీన్, దుబ్బాక విజయ్, పి.సురేష్, పి.నవీన్, మహేష్, చేడె మురళి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మోరపాక సత్యం, శిగ నసీర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలతారాము గౌడ్ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, సుంకరి జనార్దన్, దుంపల కృష్ణారెడ్డి, మూల రవీందర్‌రెడ్డి, తిరుమని యాదగిరి, కందుకూరి లక్ష్మయ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తాళాపురం సర్పంచ్ మృతి


నివాళులర్పిస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని భక్తాళాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ యర్రంశెట్టి ఓంకారం(65) గుండెపోటు రావడంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. శుక్రవారం అతడి మృతదేహానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. నివాళుర్పించిన వారిలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, నల్లపు రామ్మూర్తి, వెంకన్న, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఓంకారం మృతికి సంతాపం

సర్పంచ్ ఓంకారం మృతదేహాన్ని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సురేష్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భుజంగరావు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

సూర్యాపేట : కళ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని గుంటకండ్ల సునీత ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సూర్యాపేటలోని 25 వార్డులో శుక్రవారం ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కౌన్సిలర్ ఆకుల కవితలవకుశతో కలిసి బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. సూర్యాపేట అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.

సూర్యాపేట : మంత్రి జగదీష్‌రెడ్డి గెలుపు కోసం పట్టణంలోని చర్చ్ కంపౌండ్ వద్ద జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఆఫీస్ ఆవరణలో క్రైస్తవ మత పెద్దలతో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు. కార్యక్రమంలో జిల్లా ఫెలోషిప్ చైర్మన్ పాస్టర్ మామిడి శాంసన్, ప్రభుదాస్, సూర్యాపేట క్రిస్టియన్ మైనార్టీ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ పి.స్వరూప శశికాంత్, నియోజక వర్గ, పట్టణ అధ్యక్షులు మీసాల గోవర్ధన్, మీసాల ప్రభుదాస్, డి.పాల్, ఫాదర్ మరి యన్న, జాకబ్, జవహర్ పాల్, డేవిడ్ రాజ్, కరుణాకర్, బొద్దు మత్తయ్య, లింగనాయక్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రదాత, మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. శుక్రవారం అనంతారంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని గ్రామాలకు శ్రీరాంసాగర్ రెండో దశ ద్వారా కాళేశ్వరం జలాలను తీసుకొచ్చి బీడుభూములను సాగు భూమిగా మార్చిన ఘనత జగదీష్‌రెడ్డిదేనని ఆయన తెలిపారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసిన ఘనత మంత్రికే దక్కిందన్నారు. అనంతరం మండల కేంద్రంతో పాటు లింగాల, పొట్లపహాడ్, గూడెపుకుంట గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, మామిడి అంజయ్య, ఎంపీటీసీలు జూలకంటి వెంకట్‌రెడ్డి, గద్దల నాగరాజు, అనంతుల శ్రీనివాస్‌గౌడ్, కట్ల నాగార్జున, దంతాల వెంకన్న, మామిడి వెంకటయ్య, షరీపుద్దీన్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న గుంటకండ్ల సునీత


అనంతారంలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి


ప్రార్థన చేస్తున్న క్రిస్టియన్ మత పెద్దలు

ఒక్క చాన్స్ అంటూ వచ్చే వారిని నమ్మొద్దు

● తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి కిషోర్

అర్వపల్లి : ఈ ఎన్నికల్లో ఒక్క చాన్స్ అంటూ వచ్చే వారిని ప్రజలు నమ్మి మోసపోవద్దని తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ కోరారు. మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని కేవలం పదేళ్లలోనే చేపట్టినట్లు చెప్పారు. ప్రజల చిరకాల వాంఛ అయిన గోదావరి జలాలను తెచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసినట్లు చెప్పారు. తనను మూడోసారి ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధితో పాటు ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, చైర్మన్ పందిరి యుగేందర్, కొప్పుల భరత్‌రెడ్డి, ఎంపీటీసీ గీతాసురేష్, మండల కోర్డినేటర్ ఎర్రనర్సయ్య, మిర్యాల వెంకన్న, తోట నర్సయ్య, తొట్టి లింగయ్య, చింతల లింగయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : వెలుగుపల్లి, కేశవాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను మూడోసారి గెలిపించాలని కోరారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. మేనిఫెస్టోను అమలు చేసేందుకు కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తిరుమలగిరిలో తుంగతుర్తి, వెంపటి గ్రామాల కార్యకర్తలు కిషోర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగేందర్‌రావు, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, సర్పంచ్‌లు మామిడి వెంకన్న, మిర్యాల అనితజనార్దన్, ఎంపీటీసీ మట్టపల్లి కవిత, బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు, పులుసు యాదగిరి, సత్యనారాయణ, యాకయ్య, తడకమళ్ల రవి, తునికి సాయిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


అర్వపల్లి : పర్సాయపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్


తుంగతుర్తి : వెలుగుపల్లిలో గాదరి కిషోర్‌కు తిలకం దిద్దుతున్న ఎంపీటీసీ కవిత


అర్వపల్లి : పర్సాయపల్లిలో ఎమ్మెల్యేను ఎత్తుకుని ఊరేగిస్తున్న నాయకులు

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి

మద్దిరాల : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సాధ్యమవుతుందని గోవా బీజేపీ ఎమ్మెల్యే ఉలాస్ జగదీశ్వర్ అన్నారు. రెడ్డిగూడెం, రామచంద్రపురం గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపీ అభ్యర్థి రామచంద్రయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భూతం సాగర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జలగం అచ్చయ్యగౌడ్, నాయకులు బొమ్మెర వెంకన్న, చామకూరి లింగయ్య, వల్లపు అశోక్, వెంకటేశ్వరరావు, జనార్దన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రతి మారుమూల పల్లె అభివృద్ధి సాధించాలంటే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య కోరారు. శుక్రవారం మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, బ్రహ్మండ్లపల్లి భవానిశంకర్, బోల్క కొమరయ్య, ముత్తయ్య, కప్పల సత్యం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


రామచంద్రపురంలో మాట్లాడుతున్న గోవా ఎమ్మెల్యే జగదీశ్వర్, బీజేపీ అభ్యర్థి రామచంద్రయ్య

బహుమతుల ప్రదానం

కోదాడరూరల్ : కొమరబండలోని తేజ విద్యాలయంలో లీగల్ సర్వీస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు శుక్రవారం కోదాడ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్యాంసుందర్ బహుమతులు ప్రదానం చేశారు. తెలుగు మీడియంలో ప్రథమ బహుమతి కృష్ణప్రియ, ద్వితీయ బహుమతి తేజశ్రీ, తృతీయ బహుమతి ఆశీష్ అందుకున్నారు. ఇంగ్లిష్ మీడియంలో సుహనా, అస్మికా, ఆఫసాహజబీన్‌లు బహుమతులు పొందినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

స్టడీ మెటీరియల్ అందజేత

మునగాల: మండల పరిధిలోని గణపవరం జెడ్పీహెచ్ఎస్‌లో అనాథ విద్యార్థి పగిళ్ల సాయిభార్గవ్‌కు కోదాడ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పచ్చిపాల రామకృష్ణయాదవ్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. నోటు బుక్స్ అందజేశారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం


తిరుమలగిరిలో ప్రచారం చేస్తున్న కమల


కొమ్మాలలో ప్రచారం చేస్తున్న నాయకులు

తిరుమలగిరి : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి గాదరి కమల కోరారు. శుక్రవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని ప్రవంతిసతీష్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, కౌన్సిలర్లు పత్తెపురం సరిత, సంకెపల్లి జ్యోతి, బత్తుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిషోర్ హ్యాట్రిక్ విజయం ఖాయం

అర్వపల్లి : తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి కిషోర్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. శుక్రవారం కుంచమర్తిలో ఎంపీపీ, అర్వపల్లిలో జెడ్పీటీసీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే కొమ్మాలలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, కోడూరులో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, కాసర్లపహాడ్‌లో బొడ్డు రామలింగయ్యయాదవ్, జాజిరెడ్డిగూడెంలో మొరిశెట్టి ఉపేందర్, తిమ్మాపురంలో వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్ ప్రచారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు బైరబోయిన సునీతారామలింగయ్య, ఉగ్గం ఉపేంద్రలింగరాజు, కుంభం ఉషారాణినాగరాజు, జ్యోతిరాణి, వెంకటమ్మ, కనుకు శ్రీనివాస్, బిక్కునాయక్, పులిచెర్ల ప్రభాకర్, కదారి నరేష్, కుక్కడపు సైదులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నాగారం : తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి కిషోర్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం నాగారం, లక్ష్మాపురం,శాంతినగర్, ఫణిగిరి, వర్ధమానుకోట తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, చిప్పలపల్లి సోమయ్య, కూరం వెంకన్న, ఎల్క సైదులు, చిప్పపల్లి రాములు, మల్లేష్, మురళి, కుంటపల్లి సుధాకర్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమలగిరి : బీఆర్ఎస్ అభ్యర్థి కిషోర్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు బత్తుల శ్రీధర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నూతనకల్ : మండల పరిధిలోని మాచనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ గుగులోతు సాలమ్మతో పాటు మరో 20మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోటేష్, జానీ తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరి : ప్రచారం చేస్తున్న నాయకులు


నాగారంలో ప్రచారం..


నూతనకల్: బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

కాంపోజిట్ సిలిండర్లు ప్రమాదరహితం

కోదాడఅర్బన్ : కాంపోజిట్ సిలిండర్లు ప్రమాదరహితమని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సాయి సుభాల్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని అంజన్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో వినియోగదారులకు కాంపోజిట్ సిలిండర్ల వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వినియోగదారులకు కాంపోజిట్ సిలిండర్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ కాంపోజిట్ సిలిండర్లను వాడాలని సూచించారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ ఇండేన్ డివిజన్ ఆఫీస్ సీనియర్ మేనేజర్ కె.కీర్తి, సేల్స్ ఆఫీసర్స్ అంకుర్, దిలీప్, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అంజి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై పోలీసుల కళాజాతా

చిలుకూరు : చిలుకూరు మండలంలోని బేతవోలు, పోలేనిగూడెం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల నియమావళిపై పోలీస్ కళాజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చల్లా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. క్షణికావేశంలో గొడవలు పడొద్దని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. చిలుకూరు మండల వ్యాప్తంగా సమస్యాత్మక గ్రామాల్లో కోదాడ డీఎస్పీ, కోదాడ రూరల్ సీఐల ఆదేశాల మేరకు కళాజాతా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసులు, కళాజాతా బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో తీవ్ర నష్టం

అర్వపల్లి : అకాల వర్షాలు అన్నదాతలను వెంటాడుతున్నాయి. ఈ సీజన్‌లో అకాల వర్షాల కారణంగా ఇప్పటికే కేంద్రాల్లో సుమారు 20 వేల బస్తాల ధాన్యం తడిసిపోగా గురువారం కురిసిన వర్షానికి జాజిరెడ్డిగూడెం మండలంలో సుమారు 15 వేల బస్తాలకు పైగానే ధాన్యం తడిసింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.


జాజిరెడ్డిగూడెం సబ్‌మార్కెట్ యార్డులో ధాన్యం రాశుల మధ్య చేరిన నీళ్లు

ఈవీఎం, వీవీ ప్యాట్ల కమిషనింగ్ పూర్తి

భానుపురి : సూర్యాపేట నియోజకవర్గ శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఈవీఎం, వీవీ ప్యాట్ల కమిషనింగ్ పూర్తి చేసి.. స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచినట్లు సూర్యాపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీరబ్రహ్మచారి తెలిపారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఈవీఎం, వీవీ ప్యాట్లకు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో కమిషనింగ్ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్ సెట్ చేయడం, సింబల్ లోడింగ్ ప్రక్రియ సజావుగా జరిపినట్లు తెలిపారు.

మాక్ పోలింగ్ నిర్వహణ..

సూర్యాపేట నియోజకవర్గంలో మొత్తం 271 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 5 శాతం అనగా 17 ఈవీఎంలకు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో డ్రా తీశారు. ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి మాక్ పోలింగ్ నిర్వహించారు. ప్రతి ఈవీఎం ద్వారా అభ్యర్థికి 49 చొప్పున ఓట్లు వేసి మాక్ పోలింగ్ విజయవంతంగా పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీరబ్రహ్మచారి తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్ఓ శ్యాంసుందర్ రెడ్డి, తహసీల్దార్లు కృష్ణయ్య, మహేందర్ రెడ్డి, రంగారావు, వెంకటేశ్వర్లు, టెక్నికల్ ఇంజనీర్లు, సెక్టోరల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్‌లో భద్రం..

సూర్యాపేట ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలను వ్యవసాయ మార్కెట్‌లోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.


కమిషనింగ్ ప్రక్రియ చేపడుతున్న అధికారులు